TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 246 | సోమవారం మే 12 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు.. టాప్-10 ర్యాంకర్లు వీళ్లే..

**తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు.**
**ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి.**






హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి.
పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్‌కు మూడో ర్యాంకు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

2లో

## పాక్ దాడిచేస్తే.. వినాశకరంగా ప్రతిస్పందిస్తాం! - జేడీ వాన్స్‌తో మోదీ



పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిసింది.
భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ .. వీటికి ముగింపు పలికేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ అమెరికా ముందుకొస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల సంప్రదింపులు జరిపారనే వార్తలు వచ్చాయి. ఆ క్రమంలో పాకిస్థాన్ ఒకవేళ దాడి చేస్తే ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుందని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది.
ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చితే పూర్తిస్థాయి యుద్ధానికి దారితీస్తుందని ప్రధాని మోదీ తో జేడీ వాన్స్ పేర్కొన్నట్లు తెలిసింది. దీనికి మోదీ బదులిస్తూ.. పాకిస్థాన్ ఎటువంటి దాడులు చేయకుంటే తాము కూడా సంయమనం పాటిస్తామని చెప్పినట్లు సమాచారం. "ఒకవేళ పాకిస్థాన్ ఏదైనా చేస్తే.. ప్రతిస్పందన అత్యంత దారుణంగా, వినాశకరంగా ఉంటుంది" అని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు అమెరికా మీడియా కథనం వెల్లడించింది.

2లో

## బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించే బాధ్యత తీసుకుంటా : కేటీఆర్



రాజన్న సిరిసిల్ల : బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించి.. అన్ని విధాలా ఆదుకొనే బాధ్యత నేను తీసుకుంటా అని అతని కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు.

2లో

## సీఎం రేవంత్ ఇంట్లో ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. మండిపడ్డ



హైదరాబాద్ : టీజీ ఎప్ సెట్ ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన ఇంట్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్ ఫలితాలను తన జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి విడుదల చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంభావం,

2లో

## ఎస్సీల వాటా పెంచి రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి:

**తిరుపతి మాలల సభలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్**





ఎస్సీల వాటా పెంచి రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి: తిరుపతి మాలల సభలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్
ఇతర వర్గాలలో లేని రిజర్వేషన్ల వర్గీకరణ ఎస్సీలలోనే ఎందుకని ప్రశ్నించారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఎస్సీల జనాభా పెరిగిందని, అయినా కూడా పాత లెక్కలతోనే రిజర్వేషన్లు అందిస్తున్నారని అన్నారు. ఎస్సీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో వాటా పెంచి అప్పుడు వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ తిరుపతి మాలల ఆత్మీయ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే వివేక్. దళితులను రాజకీయంగా ప్రభావితం చేస్తున్నారని, అందుకే విడదీసి రాజకీయ లబ్ధి పొందాలని పార్టీలు నాయకులు చూస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ అన్నారు. ఇలాంటి సమయంలో హక్కులను కాపాడుకోవడానికి ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన 'మాలల సింహ గర్జన' మీటింగ్ తర్వాత మాలలకు ధైర్యం వచ్చిందని అన్నారు.
ఎస్సీ వర్గీకరణతో ఆర్డినెన్స్ లు, జీవోలు తెచ్చారని.. ఈ ఆర్డినెన్స్ వలన, జీవోల వలన అన్యాయం జరిగిందని తాము పోరాడుతున్నామని అన్నారు.

2లో

## మే 12న నాగార్జున సాగర్ కు మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్..

# వెయ్యి మందితో బందోబస్తు



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ - 2025 పోటీలు శనివారం (మే 10) హైదరాబాద్ హైటెక్స్ లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచ సుందరీమణులకు చూపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సోమవారం (మే 12) నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును సంద్శించనున్నారు.

2లో

# సంపాదకీయం

## ఉగ్రభూత పీచమణచగా

"పొరుగుదేశం నుంచి వచ్చి మన ఇంట్లో మనల్ని కొట్టి వెళితే చర్చలు అంటూ ప్రేమలేఖలు రాయడమేమిటి? మన మంత్రి అమెరికా వెళ్లి మా మీద దాడి జరిగిందని అక్కడ ఏడవడమేమిటి? ఎవరికి ఎలా సమాధానం చెప్పాలో అలాగే చెప్పాలి!"... గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక టీవీ షోలో చేసిన వ్యాఖ్యలు ఇవి! "అంతర్జాతీయ ఒత్తిళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాలిగా!" అని టీవీ వ్యాఖ్యాత అన్నప్పుడు "వంద కోట్లకు పైగా జనాభా ఉన్న మన దేశంపై ఒత్తిళ్లు ఏమిటి?" అని కూడా మోదీ బదులిచ్చారు. ఇప్పుడు దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ దేశ భద్రతను తన చేతుల్లోకి తీసుకున్నారు. పహల్గాంలో ఉగ్రమూకలు కర్కశంగా దాడి చేసి 26 మందిని హతమార్చిన తర్వాత రగిలిపోయిన ప్రధాని పాకిస్థాన్‌పై దాడికి త్రివిధ దళాలను సిద్ధం చేసి ప్రతి దాడులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు ఇంటా బయటా ఆయన ప్రతిష్ఠను అమాంతం పెంచింది. పహల్గాంలో యాత్రికుల మతం తెలుసుకొని మరీ పురుషులను మాత్రమే చంపి మన మహిళల పసుపు కుంకుమలను ఉగ్రవాదులు చెరిపేయడంతో దేశ ప్రజలందరూ ప్రతీకార వాంఛతో రగిలిపోయారు. పాకిస్థాన్‌కు సరైన గుణపాఠం చెప్పాల్సిందేనని కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నినదించారు. దీంతో ఇదే అదనుగా భావించిన ప్రధానమంత్రి... పాక్‌పై ప్రారంభించిన ప్రతి దాడులకు 'ఆపరేషన్ సిందూర్' అని వ్యూహాత్మకంగా నామకరణం చేశారు. ఏ మహిళల నుదుటిపై సిందూరం తుడిచివేయబడిందో అదే సిందూరం పేరిట ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆపరేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేసే బాధ్యతను ఇద్దరు మహిళా సైనికాధికారులకు అప్పగించారు. ప్రధాని మోదీ చతురతకు ఇది నిదర్శనం!

అమెరికా ద్వారా పాకిస్థాన్ రాయబారాలు నడిపి కాల్పుల విరమణకు ఒప్పించిందా... లేదా మరేదైనా రూపంలో శరణుకోరిందా అనేది ప్రస్తుతానికి తెలియదు కానీ... శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అనూహ్య రీతిలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇది ఒకరకంగా శుభ పరిణామమే! అయితే... పాకిస్థాన్ నుంచి వచ్చిన ఉగ్రవాదులు మత ప్రాతిపదికన మారణహోమం సృష్టించడం ద్వారా మన దేశంలో హిందువులను సంఘటితం చేశారు. ఫలితంగా ప్రధాని మోదీ అత్యంత శక్తిమంతుడిగా అవతరించారు. మాకు మోదీ ఉన్నారన్న ధీమాలో ఇప్పుడు దేశ ప్రజలు ఉన్నారు. నాడు ఇందిర.. నేడు మోదీ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన రాత్రి పాకిస్థాన్ గడ్డపై తిష్ఠవేసిన దాదాపు వంద మంది ఉగ్రవాదులను మట్టుబెట్టగలగడం మన దేశం సాధించిన విజయం. గతంలో పాకిస్థాన్‌పై మన దేశం రెండు పర్యాయాలు యుద్ధం చేయవలసి వచ్చింది. ఈ రెండు సందర్భాలలోనూ భారత దేశానిదే పైచేయి అయింది. మన దేశం 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం చేసింది. అప్పుడే పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయి స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రెండుసార్లు పాకిస్థాన్‌తో, ఒకసారి చైనాతో యుద్ధం చేయాల్సి వచ్చింది. 1971 తర్వాత భారత్%-%పాక్ మధ్య ఉద్రిక్తతలు ఏర్పడటం, స్వల్ప స్థాయిలో దాడులు చేసుకోవడం మినహా పూర్తి యుద్ధం జరగలేదు. 1971లో జరిగిన యుద్ధం గురించి ఇప్పుడు అరవై ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా పూర్తిగా తెలియదు. అప్పుడు దేశ మంతటా బ్లాక్ ఔట్ పాటించారు. సైరన్ మోతలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతికారు. అప్పుడు దివంగత ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండగా ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉన్నారు.

ఇద్దరూ శక్తిమంతమైన నాయకులే! 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ప్రపంచ దేశాలపై ఎల్లకాలం అమెరికా పెత్తనం చేయడమేమిటి? మనమెందుకు ఆ పని చేయకూడదు? అని చైనా తలపోస్తోంది. అమెరికాను తప్పించి ఆ స్థానంలో తాను పెద్దన్న పాత్రను పోషించాలని చైనా భావించడం వల్ల అమెరికాకూ చైనాకూ పొసగడం లేదు. మరో వైపు భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది.

భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా... శుక్రవారంనాడే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. అంతర్జాతీయంగా ఎవరి ప్రయోజనాలు వారికి ఉంటాయి. రష్యా%-%ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగా ఉభయ దేశాలూ నష్టపోయాయి. రష్యాకు తిరుగులేని సైనిక శక్తి, ఆయుధ సంపద ఉన్నప్పటికీ... పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా అండతో ఉక్రెయిన్ ఎదురొడ్డి నిలబడగలుగుతోంది. రష్యాతో తలపడటానికి అవసరమైన సహాయం కోసం ఉక్రెయిన్ తమ దేశంలోని సహజ వనరులు, ముఖ్యంగా ఖనిజ సంపదపై హక్కులను అమెరికాకు ధారాదత్తం చేయాల్సి వచ్చింది. మరోవైపు రష్యా కూడా పూర్వం ఉన్నట్టుగా ఆర్థికంగా పటిష్ఠంగా లేదు. మొత్తం మీద ఈ యుద్ధం వల్ల బలవంతుడు, బలహీనుడు కూడా నష్టపోయారు%-%నష్టపోతున్నారు. ఆర్థిక... వాణిజ్య... యుద్ధం! యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగాయి.

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండో పర్యాయం బాధ్యతలు చేపట్టిన తర్వాత వివిధ దేశాలపై సుంకాలను పెంచడంతో ప్రపంచ దేశాలు అల్లాడిపోయాయి. ప్రపంచీకరణ ఫలితం ఇది. గతంలో ఉంటే తినేవాళ్లం, లేకుంటే పస్తులు ఉండేవాళ్లం. ఇప్పుడు పరిస్థితి వేరు. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలనుకుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది.

## సీఎం రేవంత్ ఇంట్లో ఎప్‌సెట్ ఫలితాలు విడుదల.. మండిపడ్డ

మొదటిపేజీ తరువాయి

పాలన మీద, విద్యార్థుల మీద ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి, మంత్రులు కూడా 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పోటీ పరీక్షల ఫలితాలను తమ ఇంటి నుండి విడుదల చేయలేదు అని ఆయన గుర్తు చేశారు. అయితే కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి లేక జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి పాలన కొనసాగించే ఈ ముఖ్యమంత్రి, అటు పోలీసులను పని చేసుకోనివ్వడం లేదు, ఇటు అధికారులను పని చేయనివ్వడం లేదు. సెక్రటేరియట్ మొఖం చూడడం లేదు. ప్రజా పాలన అంటే ఇదేనా?? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

## పాక్ దాడిచేస్తే.. వినాశకరంగా ప్రతిస్పందిస్తాం! - జేడీ వాన్స్‌తో మోదీ

మొదటిపేజీ తరువాయి

అయితే, అదే రోజు రాత్రి భారత్‌లోని 26 ప్రదేశాలపై పాకిస్థాన్ దాడులు చేయగా.. వాటన్నింటినీ భారత బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి. అనంతరం పాక్ వైమానిక కేంద్రాలపైనా భారత్ విరుచుకుపడింది. దీంతో కాల్పుల విరమణకు సిద్ధమంటూ పాక్ సైన్యం కోరడంతో తాత్కాలిక విరమణకు భారత్ అంగీకరించింది.

పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ 'భారత సేన గర్జించింది' – రాజ్‌నాథ్

తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం.. అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలా ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో మే 12న చర్చలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి కీలక స్పందన వచ్చింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయంపై మాట్లాడేది లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాదుల అప్పగింతపై పాక్ మాట్లాడితే తాము మాట్లాడుతామని తెలిపాయి. అయితే, ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని, అటువంటి అవసరమూ లేదని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది.

## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ 'భారత సేన గర్జించింది' - రాజ్‌నాథ్

**భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.**



ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ 'భారత సేన గర్జించింది' - రాజ్‌నాథ్




ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు.. టాప్-10 ర్యాంకర్లు వీళ్లే..

మొదటిపేజీ తరువాయి

అగ్రికల్చర్–ఫార్మాలో..

అగ్రికల్చర్–ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, అఖిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి.

## ఎస్సీల వాటా పెంచి రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి:

మొదటిపేజీ తరువాయి

మాలలకు సరైన వాటా కోసం పోరాడుతున్నామని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు పెంచితే మాలలకు సరైన వాటా, ప్రాతినిథ్యం వస్తుందని అన్నారు. అందుకోసం ఏపీలో కూడా కొట్లాడాల్సి అవసరం ఉందని అన్నారు.

హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో వర్గీకరణ చేసినప్పుడు .. దళితుల సంఖ్యకు తగినట్లు వాటా పెంచిన తర్వాతనే రిజర్వేషన్ల వర్గీకరణ చేశారని.. తెలంగాణలో కూడా వాటా పెంచాల్సిందేనని అసెంబ్లీ తీర్మానం సందర్భంగా స్పష్టంగా చెప్పానని అన్నారు.

తెలంగాణ, ఏపీలో కూడా ఎస్సీ రిజర్వేషన్లు పెంచి వర్గీకరణ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మాట్లాడితేనో, మీటింగ్ లు జరిగితేనో న్యాయయం జరగదని.. కొట్లాడితేనే న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ తప్పుల తడకగా జరిగింది: చిత్తూరు మాజీ ఎంపి రెడ్డప్ప

ఎస్సీ వర్గీకరణ తప్పుల తడకగా జరిగిందని చిత్తూరు మాజీ ఎంపి రెడ్డప్ప మండిపడ్డారు. వర్గీకరణ వలనపిల్లల భవిషత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. తిరుపతి మాలల ఆత్మీయ సభలో పాల్గొన్న రెడ్డప్ప.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దళితుల కోసం కొట్లాడిన వారిలో అంబేద్కర్ తరువాత కాకా వెంకట స్వామి గుర్తుకు వస్తారని అభిప్రాయపడ్డారు. వివేక్ విద్యావేత్త, వ్యాపార వేత్త అని.. రాజకీయాలలో నిస్వార్థ సేవాపరుడు అని కొనియాడారు. రాష్ట్రాన్ని పాలించే సత్తా ఉన్న నేత వివేక్ వెంకట స్వామి అని ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

### మే 12న నాగార్జున సాగర్ కు మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్..

## వెయ్యి మందితో బందోబస్తు

మొదటిపేజీ తరువాయి

ప్రపంచ సుందరీమణుల రాకకోసం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. భద్రతా దృష్ట్యా బాంబు స్కాడ్, డాగ్ స్కాడ్, ఏరియా డామినేషన్ బృందాల చేత విస్తృత తనిఖీలు నిర్వహించింది జిల్లా పోలీసు యంత్రాంగం. నాగార్జునసాగర్ లో దాదాపు వెయ్యి మంది సిబ్బందితో పటిష్ఠ బందోదుస్తుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

వివిధ దేశాల నుంచి సుందరీమణులతో పాటు ప్రతినిధులు వస్తున్నందున ఎలాంటి అవాంచనీయా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బుద్ధవనం సందర్శన ప్రాంతాలలో డ్రోన్ల పై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు.

ఇప్పటికే బుద్ధవనంతో పాటు అతిథులు రెస్ట్ తీసుకోవడానికి విజయ విహార్ గెస్ట్ హౌస్ ను అందంగా తయారు చేసింది పర్యటకశాఖ. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలిస్తూ అన్ని అంశాలను మానిటరింగ్ చేస్తున్నారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్చంద్ర పవార్.

## బాధ పడకుర్రి.. మహేశ్‌ను ఇండియాకు రప్పించే బాధ్యత తీసుకుంటా : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

జీవనోపాధి కోసం గల్ఫ్ దేశం పోయి, అక్కడ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మండేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మంద మహేశ్ కుటుంబాన్ని పరామర్శించారు.

సౌదీ అరేబియా దేశంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేశ్‌తో వీడియో కాల్‌లో మాట్లాడి, అధైర్య పడొద్దని, అండగా నేనుంటా అంటూ మహేశ్‌కు ధైర్యం చెప్పారు. మనోళ్ళను పంపించి నీకు అండగా ఉండే విధంగా అన్ని రకాలుగా చూస్తానని మహేశ్‌కు కేటీఆర్ తెలిపారు. సొంత ఖర్చులతో ఇండియాకు రప్పిస్తానని మహేశ్‌కు భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల పరంగా మహేశ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోడానికి ముందుంటానని హామీ ఇచ్చారు కేటీఆర్.

## ఉగ్రవాదంపై రాజీ లేదు.. పాక్‌ని తుడిచిపెట్టేసే సత్తా మనకు ఉంది: శిందే

ముంబయి: ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లో సహించదని.. ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్‌ను తుడిచిపెట్టేసే సత్తా మన దేశానికి ఉందని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే అన్నారు. ఆదివారం ఆయన ముంబయిలో మీడియాతో మాట్లాడారు. నాలుగు రోజుల పాటు డ్రోన్, క్షిపణి దాడులతో సరిహద్దు ప్రాంతం దద్దరిల్లిన నేపథ్యంలో శనివారం భారత్ –పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజు శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

ఉగ్రవాదంపై ఎట్టిపరిస్థితుల్లో రాజీ ఉండదని, దీన్ని సహించేది లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్నిచ్చారన్నారు. బాహ్య ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ ప్రపంచ పటం నుంచి పాక్‌ను తుడిచిపెట్టే సామర్థ్యం భారత్‌కు ఉందన్న శిందే.. మన దేశ దృఢమైన వైఖరిని చూసి పాకిస్థాన్ నేర్చుకోవాలన్నారు. తన సొంత పరిమితులేంటో తెలుసుకొని భారత్‌తో సంబంధాలు పెట్టుకోవాలన్నారు.భారత్–పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్(%ణ+మీా%)లు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే11:**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాద్ సూర్యపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బాహెూజీ గూడెం గ్రామపంచాయతీలోని భోజ్య తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో మరిపెడ బంగ్లాకు వెళ్తుండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్ (19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరోసటి రోజు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జరిగిన



ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.అదే రోజు రాత్రి ఇటుక బట్టీలకు రేగాడి మట్టి తోలుతున్న వాహనాలు తగిలి ఉంటాయని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని మృతుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహెూజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీర భద్రం,బానురుషి,శ్రీను,డాక్టర్ వేంకన్నా,గండి వీరభద్రం,తొట్టి సత్యం,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేసిన భార్య




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 11 :**
తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ప్రియుడితో కలిసి భర్త హత్యకు పాల్పడడమే కాకుండా ప్రమాదవశాత్తు భవనంపై నుంచి పడి చనిపోయాడని అంత్యక్రియలు చేసి నమ్మించే ప్రయత్నం చేసింది భార్య. కానీ సవితి తల్లి తన తండ్రిని హత్య చేసిందని కొడుకు ఫిర్యాదు చేయడంతో పోలీసుల విచారణలో ఈ విషయం బట్టబయలైంది. నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూర్ మండలం కల్లెడి గ్రామానికి చెందిన గుగులోత్ శంకర్ కు గుగులోతి యమునా రెండవ భార్య. యమునాకు అదే గ్రామానికి చెందిన సునావత్ నందు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉంది. ఈ నెల 6న గుగులోత్ శంకర్ దాబాపై నుంచి కిందకు దిగుతుండగా అతని రెండవ భార్య యమునా అతన్ని మెట్లపై నుంచి తోసేసింది. కిందపడిన శంకర్ చనిపోకపోవడంతో తన ప్రియుడైన నందుతో కలిసి ఇంట్లోకి తీసుకెళ్లి శంకర్ గొంతునులిమి హత్య చేశాడు. అయితే బిల్డింగ్ మెట్లపై నుంచి పడడం వల్ల శంకర్ చనిపోయాడని అందరినీ నమ్మించి 7న అంత్యక్రియలు నిర్వహించింది. అయితే అతని కొడుకు గుగులతో రమేష్ ఫిర్యాదు మేరకు మాక్లూర్ పోలీసులు కేసు న మోదు చేశారు. సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాక్లూర్ ఎస్సై రాజశేఖర్,సిబ్బంది విచారణ జరిపి గుగులోత్ యమునా , ఆమె ప్రియుడు సునావత్ నందులను అదుపులోకి తీసుకుని విచారించడంతో తామె శంకర్ ను హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి సెల్ ఫోన్లు, రాడ్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపినట్లు సిఐ తెలిపారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం





మహబూబాబాద్ జిల్లా కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించబడినది .ఈ సందర్భంగా నేచర్ క్యూర్ డాక్టర్ జే.వి.యన్. చారి హాజరై ఆరోగ్యానికి సంబంధించిన యోగాసనాలు, ప్రాణాయామం విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ...... మన వాకర్ సభ్యులకు ఉచితంగా ప్రకృతికి సంబంధించిన వివిధ రకాల ఆరోగ్యకర అంశాలను నేర్పించడం చాలా సంతోషకరమని అన్నారు .ఈ కార్యక్రమంలో ఈ శిక్షణను వాకర్ సభ్యులు అందరూ హాజరై విజయవంతం చేయాలని తద్వారా మన ఆరోగ్యాలను కాపాడుకున్న వారము అవుతామని శిక్షణ ఇస్తున్నటువంటి డాక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నామి రెడ్డి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య కోశాధికారి సోమ విష్ణువర్ధన్, నల్లు దేవేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాసరెడ్డి, మధుసూదన్, మేడ వెంకటేశ్వర్లు ,పూజారి వెంకటేశ్వర్లు, మోహన్ ,వేముల రవీందర్, వాసం నాగేశ్వరరావు, ధనసరి పగడయ్య ,పరమాత్మ చారి, రవి, రామకృష్ణ, సజ్జన వెంకటేశ్వర్లు, శ్రీధర్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దుకాణ సముదాయం సువిద ఆశ్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 11:**
ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నూతన దుకాణ సముదాయం , సువిద ఆశ్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ సొంత ఇల్లు లేకుండా కిరాయి ఇళ్లలో నివసించే ఆర్యవైశ్య కుటుంబాలలో ఎవరైనా చనిపోతే వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అంత్యక్రియల నుండి దశ దిన కర్మ వరకు ఉచితంగా సువిద ఆశ్రమం లో ఆశ్రయం కల్పించడం జరుగుతుందని అన్నారు. నూతన దుకాణ సముదయానికి సువిద ఆశ్రమం నిర్మాణానికి



సహకరించిన ఆర్య వైశ్య పెద్దలను అభినందించారు. ఆర్య వైశ్యులు హిందూ ధర్మ రక్షణ, సేవ కార్యక్రమాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని వారు అఖంక్షించారు. భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్నా యుద్ధపరిణామాల్లో భాగంగా ప్రతి ఒక్కరు భారత్ సైన్యానికి మనోధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని నిత్య పూజలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు కొండా వీరశేఖర్ గుప్త, కాసుబ సంపత్ కుమార్ గుప్తా, కాపర్తి వెంకటేష్ గుప్తా, మామిడి రాజేందర్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్,ఇల్లందుల ప్రభాకర్, ఆర్య వైశ్య సంఘం కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజం వృత్తికే న్యాయం చేసిన నర్సింగ్ రావు



**నిజామాబాద్ (మన వెలుగు) మే 11 :**
అన్ని వృతుల్లో కెల్లా జర్నలిజం వృత్తి ఉత్తమ మైనదని జర్నలిజం వృత్తికే న్యాయం చేసిన నర్సింగ్ రావు అనీ నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. అదివారం రోజు నిజామాబాదు లోని క్యాంపు కార్యలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల జర్నలిస్టల సంక్షేమ సంగం ఆధ్వర్యంలో విజయవాడ లోని తుమ్మల పల్లి కలాక్షేత్రం లో సీనియర్ జర్నలిస్ట్ అవార్డు పొందిన బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గంలో సీనియర్ జర్నలిస్ట్ బి. ఆర్. నర్దింగ్ రావు జర్నలిజ%శీ% లో గొప్ప విలువలతో సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందిస్తూ, ప్రజల చేత ప్రశంసలు పొ%శీ%దుతూ భూ కబ్జా దారుల్లో గుబులు పుట్టిస్తూ వెనక అడుగు వేయకుండా జర్నలిజమ్ లో ముందుకు వెళ్తున్న నర్సింగ్ రావు ఇంకా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని అరవింద్ ధర్మపురి అన్నారు.2024- 25 గాను రాష్ట్ర స్థాయి పౌర విభాగం (సీనియర్) ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఏప్రిల్ 12 నా తెలుగు రాష్ట్రాల జర్నలిస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానం జరగటం నిజామాబాదు జిల్లాకే గర్వకరణమని అన్నారు.ఇది ఇలా ఉండగా బాల్కొండ లో పుట్టిన ఊరిపై పురాతన ఖిల్లా చరిత్రను పుస్తక రూపంలో తేవడమే కాకుండా ఈ ప్రాంతంలో ఐదు ఆలయాల గురించి వివరించడం విశేషమని ఆయన అన్నారు.

అవార్డు రాజులకే అంకితం...

2024 - 25 సంవత్సరానికి గాను జర్నలిజంలో నర్సింగ్ రావు సేవల్ని గుర్తించి పౌర విభాగంలో తగిన గుర్తింపును ఇచ్చిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగ నాయకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు జి. శ్రీనివాస్ లకు బ్రాహ్మ రౌతు నర్సింగ్ రావు కృతజ్ఞత్సలు తెలియజేస్తూ నా అవార్డును పూర్వపు అల్లకొండ ఖిల్లా రాజులైన అల్లయ్య,కొండయ్య మరియు బాల్కొండ ప్రజానికానికి అంకిత మిస్తున్నాను అనీ నర్సింగ్ రావు వివరించారు.

## దత్తగుడిలో ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 11:**
భారత్,పాకిస్థాన్ ఉద్రికత్తల నేపథ్యంలో సైనికులకు విజయం చేకూరలని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఈమేరకు ఆదివారం జవాన్లకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని, దేశభూబాగానికి, ప్రజలకు ఎటువంటి నష్టం కలగకూడదని మల్లారం దత్త గుడిలో ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నా పాకిస్తాన్ భారత్ చర్యను భరించలేక దేశంపైన, మన పౌరులపైన దాడులకు పాల్పడటాన్ని భారత్ త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం చేసుకొని మళ్లీ భారత్ పై దాడులు



చేయడంతో పాకిస్తాన్ వంకర బుద్ధి ప్రపంచదేశాలకు స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రపంచ దేశాలు సైతం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ కు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోరు కెరటం కోనపురి రాములు వర్ధంతి స్తూపం ఘనంగా నివాళులు..

తెలంగాణ పోరు కెరటం, దాసిరెడ్డిగూడెం ముద్దుబిడ్డ



కూనపూరి రాములు గారి 11వ వర్ధంతి సందర్భంగా వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలోని రాములన్న స్థూపం దగ్గర పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యకమంలో మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డివిఆర్

పెద్దేముల్ గ్రామానికీ చెందిన బిర్గల నర్సయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పెద్దేముల్ మండలం ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని ఓదార్చి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు తన వంతు ఆర్థిక సహాయంగా 5000 (ఐదు వేల రూపాయలు) అందజేసారు. విరితో పాటు విష్ణు అన్న యువసేన సభ్యులు పర్యాద కిరణ్ పాల్గొన్నారు.

## 17 సంవత్సరాలుగా మొక్కలు నాటుతున్నాను.......

- నూతన గృహ ప్రవేశం రోజు మొక్కలు ఇచ్చిన...
- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.....

మహబూబాబాద్ జిల్లా కేంద్రం ఆదివారం చేవ్వుల ప్రభాకర్ నగర్లో నూతన గృహ ప్రవేశం జరుపుకుంటున్న గీసాగాని కుమార్. లక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి మొక్కలు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ..... ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం నా జీవితాన్ని అంకితం చేసి రోజు రోజుకు పెరిగి పోతుంన్నా వాతావరణ కాలుష్య తగ్గించేందుకు ఏదో ఒక సందర్భంగా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. గీసాగని కుమార్ అన్న కూడ ఒక మంచి సమాజిక సేవకుడు అని అన్నారు. వీరు లాక్ డౌండ్లో 2 వార్డులను దత్తత తీసుఅనిఒక్కరు కూడా



ఇలాంటి సంప్రదాయాన్ని పాటించి మొక్కలు నటినట్లు అయితే మనకు సకాలంలో వర్షాలు కురుస్తాయని.స్వచ్ఛమైన గాలి.నీరు మనకు ఈ చెట్లా ద్వార వస్తాయని రాబోయే భావితరాల కోసం మన వంతు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేస్తూ మన పూర్వీకులు మనకు అందించిన స్వచ్ఛమైన పర్యావరణ మన కూడా వారికి ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు.తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



భువనగిరి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుక్కదూగు పద్మ నర్సింహా ముదిరాజ్ గార్ల కుమార్తె వివాహానికి హాజరైన భువనగిరి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ కాంగ్రెస్ సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కానుకంటి ప్రేమ్ కుమార్ నాయకులు నాకోటి నగేష్ మోత్కుపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం - ఈనెల 20లోగా వివరాలు నమోదు చేసుకోండి

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతులకు రూ. 20,000 ఆర్థికసాయం – పలు వివరాలు తెలిపిన అధికారులు ఎవరికి వర్తించదు అంటే: ఇప్పటికే పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 6,000ను రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసింది. మిగిలిన రూ. 14,000 సాయాన్ని మూడు విడతల్లో కూటమి ప్రభుత్వం రైతులకు అందించనుంది. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు ముందే ఈ సాయాన్ని అందించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా చర్యలు సైతం మొదలు పెట్టింది. ప్రజా ప్రతినిధులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్?కమ్ ట్యాక్స్ చెల్లించేవారికి ఈ పథకం వర్తించదు.రైతు సేవా కేంద్రాలకు ఫైనల్ లిస్ట్: జిల్లా స్థాయిలో పరిశీలన పూర్తయిన తర్వాత వెబ్‌ల్యాండ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పింపిస్తారు. అక్కడ నుంచి ఆర్‌జీఎస్‌కు పంపిన తరువాత, ప్రభుత్వ గైడ్?లైన్స్



ప్రకారం ఆధార్ అనుసంధానంగా అనర్హులను గుర్తిస్తారు. అనంతరం ఫైనల్ జాబితాను మళ్లీ రైతు సేవా కేంద్రాలకు పంపుతారు. అందులోని లబ్ధిదారులందరితో సంబంధిత అధికారులు ఈ–కేవైసీ చేపిస్తారు.లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత ఉంటుంది. ఇందుకోసం రైతుసేవా కేంద్రాల వారీగా వెబ్‌ల్యాండ్ డేటాను గ్రామ వ్యవసాయ సహాయకులతో పాటు మండల వ్యవసాయ అధికారి లాగిన్లకు ఇచ్చారు. వెబ్‌ల్యాండ్‌లో సర్వే నెంబర్లు, రైతు పేరు, భూమి విస్తీర్ణం రైతు సేవాకేంద్రాల్లో పరిశీలిస్తారు. అనంతరం వ్యవసాయాధికారి లాగిన్‌కు ఆ వివరాలను పంపిస్తారు. ఆ తర్వాత జిల్లా వ్యవసాయ అధికారికి వివరాలు వెళ్తాయి. వెబ్‌ల్యాండ్‌లో ఏమైనా తప్పులుంటే వాటిని సరిచేస్తారు. క్షేత్రస్థాయిలో అనర్హులను గుర్తించి లిస్ట్ నుంచి తొలగిస్తారు. అర్హులంతా తమ వివరాలను రైతుసేవా కేంద్రాల్లో తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. 20వ తేదీలోగా నమోదు చేసుకోవాలి: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఖరీఫ్ పెట్టుబడి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రామారావు తెలిపారు. ఇప్పటికే పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతు సేవా కేంద్రంలో ఈనెల 20లోగా వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన వైసిపి కార్యకర్తలు. మాచర్ల ఎమ్మెల్యే.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో తాళ్లపల్లి గ్రామానికి చెందిన వైసిపి పార్టీకి సంబంధించిన 20 కుటుంబాలు ఆదివారం నాడు (11.05.2025) వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగింది. వారి అందరిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సిహెచ్ ఓల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి : ఏ ఐ టి యుసి ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్





● 14వ రోజుకు చేరిన సమ్మె

నర్సరావుపేట పట్టణంలో సిహెచ్ఓ లు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 14వ రోజుకి చేరుకుంది. ఈ సమ్మె లో పాల్గొన్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్థికంగా,ఆర్థికేతర సమస్యల పరిష్కారం, రావాల్సిన బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 14వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన 6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సీహెచ్ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపిఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్ గ్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ గారి దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు దోరణిలో, సిహెచ్ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని,చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్,శివ, కోటి, కమల, మధు, భాగ్య, విక్రమ్, ఆసిఫ్, శ్రీనివాసరావు, గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదనవెంకట్, చక్రవాకం సత్యనారాయణ, రాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ మృతదేహానికి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఘన నివాళి.

జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందాడు ఏపీ జవాన్ మురళీ నాయక్. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన అతను జమ్మూక శ్మీర్‌లోని ఎల్ఓసీ వద్ద పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం (మే11) మురళీ నాయక్ స్వగ్రామంలో ఈ వీర జవాన్ అంత్యక్రియలు జరగనున్నాయి. జవాన్ వీర మరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రగా ఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రభుత్వం తరఫున మంత్రి సవిత చేతుల మీదుగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. తాజాగా మురళీ నాయక్ కుటుంబానికి నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. రేపు ఉదయం బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాకు బాలయ్య వెళ్లనున్నారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఈ ఆర్థిక సాయాన్ని వారికి అందజేయనున్నారు.మురళీ నాయక్ అంత్యక్రియల్లో పవన్ కల్యాణ్. బాలకృష్ణతో పాటు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు జవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల జీతం రూ. 2.17 లక్షలను



నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మురళీ నాయక్ పార్థివ దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి కల్లితండాకు తీసుకు వస్తున్న సమయంలో జై జవాన్ జై జవాన్ అంటూ రోడ్డు పొడవునా జనం నివాళులు అర్పించారు. ఆదివారం మురళీ నాయక్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించ నున్నారు. కాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మురళీ నాయక్ అంత్య క్రియల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే ఆయన కల్లితండాకు చేరుకుని జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు .

# మాచర్లలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక .జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు.



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను మాచర్ల పట్టణంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. ఉదయం 10.00 గం.లకు నెహ్రూ నగర్ లోని వివియన్ గార్డెన్స్ నందు పీజీఆర్ఎస్ ప్రారంభమవుతుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తూ, ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నియోజక వర్గాల స్థాయిలో నిర్వహించదలిచామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే చిలకలూరి పేట, నరసరావు పేట నియోజక వర్గాల్లో పీజీఆర్ఎస్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పుడు మాచర్లలో పీజీఆర్ఎస్ అవకాశాన్ని నియోజక ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యుద్ధభూమిలో ఒలికిన ఆర్మీ జవాన్, మురళీ నాయక్ పోరాట పటిమ యావత్ దేశానికి గర్వకారణం: వజ్రం నాయక్

● శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్

భారత ఆర్మీ జవాన్, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, సత్యసాయిజిల్లా, గోరంట్ల మండలం, కల్లితండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ మృతి అత్యంత బాధాకరం అని మాచర్ల పట్టణంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నివాళులర్పించారు. దాయాది దేశం పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ ఈ దేశానికి అందించిన సేవలు తెలుగువారికే గర్వకారణం యుద్ధభూమిలో ఒలికిన మురళీనాయక్ రక్తం భరతమాత నుదిటన అద్దిన కస్తూరి తిలకం భరతమాత ఒడిలో, యుద్ధం చేస్తూ ఒరిగిన ఈ తెలుగు సైనికుడికి నా జోహార్లు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ సేవలను ఈ దేశం, ఈ రాష్ట్రం మరచిపోదు అని అన్నారు. మురళీనాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు వజ్రం నాయక్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దేశ రక్షణలో మురళి చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యూవత్ దేశం గర్విస్తోందనీ యువ జవాన్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని



పేర్కొన్నారు. ఈ ఆపరేషన్, పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని ఇనుమడింపజేసింది" అని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత సైనిక బలగాలు తీసుకుంటున్న అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచారని, దేశం మొత్తం సైన్యానికి అండగా ఉందని అన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ పౌరులందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను, హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇలాంటి సమయాల్లోనే దేశ వ్యతిరేక శక్తులు పన్నే కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయ భద్రతను పరిరక్షించుకోవడానికి పౌరులందరూ సమష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

# నేడు ఎన్. ఆర్. ఐ, ట్రాన్స్పోర్ట్ అధినేత ఎన్ రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అన్నదానం

● బాల బాలికలకు పాదరక్షలు వితరణ

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందునేడు 12-05-2025 న వృద్ధులకు వృద్ధ మహిళలకు, వృద్ధ పురుషులకు దివ్యాంగులకు దివ్యాంగు పురుషులకు దివ్యాంగ మహిళలకు చిన్నారులకు బాలురల కు బాలికలకు మరియు ఆ దారిన వెళ్లే చిరు వ్యాపారులకు బాటచారులకు పాదచారులకు ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం ప్రముఖ ఎన్ . ఆర్.ఐ ట్రాన్స్పోర్ట్ అధినేత ఓబులు వారి పల్లి మండలం చిన్న ఓరంపాడు కమ్మ పల్లె వాస్తవ్యులు నాగినేని. రమేష్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపిస్తున్నట్లు %ర% బాల బాలికలకు పాదరక్షలు వితరణ చేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ దట్టం. రఘురామయ్య ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. ఇలాగే పుట్టినరోజులు మరియు పెళ్లి రోజులు మరియు ఏ ఇతర సౌకర్యాలైన అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9703105755, 8501005384, 9440883354, 7386101853.

# పలు శుభకార్యములకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి





జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు సరిత హనుమారెడ్డి కూతురు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.రుద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు పాండాల రమేష్ కూతురు నిశ్చితార్థానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బండారు ఆగమయ్యగౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్మీ జవాన్, తెలుగు తల్లి ముద్దుబిడ్డ మురళి నాయక్ మృతి అత్యంత బాధాకరం : దేశావత్ మల్లయ్య నాయక్



యుద్ధభూమిలో ఒలికిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ పోరాట పటిమ యావత్ దేశానికి గర్వకారణం అని వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ కొనియాడారు. తెలుగు తల్లి ముద్దుబిడ్డ, భారత



ఆర్మీ జవాన్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం తల్లి తండా గ్రామానికి చెందిన మెఘావత్ మురళి నాయక్ మృతి అత్యంత బాధాకరమని పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేశావత్ మల్లయ్య నాయక్ వీర జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదివారం, వీరబల్లి మండలం, పెద్దవీడు గ్రామం, రెడ్డివారిపల్లె శ్రీ లక్ష్మీనరసింహ స్వామి తిరుణాల మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ధర్మారెడ్డి మరియు ఈశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుణాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని తిరుణాల కమిటీ సభ్యులకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్నే మార్చిన క్షణాలవి!


మృణాల్ ఠాకూర్

చిత్రసీమలో పాత్రలతోనే గుర్తుండిపోయే తారలు చాలా అరుదు. అందులో ఒకరు కథానాయిక మృణాల్ ఠాకూర్. కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పించే ఈ భామ.. ఒక ఆడిషన్ తన జీవితాన్నే మార్చిందని అంటోంది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మృణాల్.. తన కెరీర్‌కు నాంది పలికిన క్షణాల్ని గుర్తు చేసుకుంది. “నటన పట్ల నాకు ఉత్సాహం ఉన్నా మొదట్లో దాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా సమయం పట్టింది. నటనపై మక్కువ పెంచుకున్నప్పటికీ.. నా కలల్ని ఎలా స్వీకరిస్తారో తెలియక.. ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచుకోలేదు. అనుకోకుండా ఓ రోజు నా స్నేహితురాలు ఒక మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పింది. అక్కడికి వెళ్లాను. అది నా మాతృభాష కాబట్టి.. నేను ఇరగదీసేశాను. అదే నాకు ఓ పాత్రను సంపాదించిపెట్టి.. నటనా ప్రయాణంలో మొదటి అడుగు వేసేలా చేసింది. కెరీర్‌లో ఎంతో మంది ప్రేక్షకుల ప్రేమను పొందడానికి కారణమైన ఆ క్షణాలు నా కెరీర్‌లో ఎప్పుడూ ప్రత్యేకమే” అని చెప్పుకొచ్చింది.



# దర్శకుడి కల నెరవేర్చిన సూర్య, కార్తి..

కార్తి , అరవింద స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మెయ్యజగన్' . '96' ఫేమ్ ప్రేమ్ కుమార్ దీనిని రూపొందించారు. ఇదే చిత్రాన్ని తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదల చేశారు. ఫీల్‌గుడ్ కథతో వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. అయితే.. చిత్ర దర్శకుడు ప్రేమ్‌కుమార్ ఎన్నో ఏళ్ల కలను తాజాగా సూర్య, కార్తి నెరవేర్చారు. ఆయనకు ఎంతో ఇష్టమైన మహీంద్రా థార్‌ను గిఫ్ట్‌గా అందించారు. దీనిపై ప్రేమ్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. హీరోలకు కృతజ్ఞతలు చెబుతూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.“మహీంద్రా థార్ అంటే నాకెంతో ఇష్టం. అది నా డ్రీమ్ వెహికల్. 5 డోర్ వెర్షన్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూశా. మరీ ముఖ్యంగా Roxx AX 5L తెలుపు రంగు థార్ కోసం వేచి చూశా. ఎట్టకేలకు అది మార్కెట్‌లోకి వచ్చింది. దాచుకున్న డబ్బుతో దానిని కొనుగోలు చేయాలనుకున్నా. కాకపోతే బుక్ చేశాక ఏడాది పాటు ఎదురుచూడాలని తెలిసింది. ఆ తర్వాత నా దగ్గర ఉన్న డబ్బు కూడా ఖర్చు అయిపోయింది. దీంతో నా కలను విరమించుకున్నా.మొన్న సూర్య నుంచి నాకొక సందేశం వచ్చింది. నాకెంతో ఇష్టమైన కారు ఫొటో పంపించి.. “కారు వచ్చేసింది” అని అన్నారు. నాకేం అర్థం కాలేదు. ఫొటో చూసి షాకయ్యా. సూర్య నాకోసం ఈ కారు కొని గిఫ్ట్‌గా ఇచ్చారు. కార్తి చేతుల మీదుగా కారు తాళాలు అందుకున్నా. దీనిని నేను గిఫ్ట్‌గా చూడను. ఒక అన్న తన తమ్ముడి కలను నెరవేర్చినట్లు చూస్తా” అని పోస్ట్ చేశారు. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మెయ్యజగన్' చిత్రానికి సూర్య, జ్యోతిక నిర్మాతలుగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# కమల్-రజనీకాంత్ గ్యాంగ్‌స్టర్ మూవీ – లోకేశ్ కనగరాజ్ ఏమన్నారంటే?



లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్‌తో సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ . ప్రస్తుతం ఆయన రజనీకాంత్‌తో 'కూలీ' రూపొందిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా లోకేశ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'లియో' ఆశించిన విజయం అందుకోకపోవడం, 'కూలీ', రజనీకాంత్-కమల్ సినిమాల గురించి ఆయన మాట్లాడారు. 'కూలీ' తర్వాత తాను 'ఖైదీ 2' కోసం వర్క్ చేయనున్నానని తెలిపారు. ఆ తర్వాత 'విక్రమ్ 2' ఉంటుందన్నారు.



**విమర్శలు బాధించలేదు:**

“మాస్టర్' సమయంలో 'లియో' ఐడియా గురించి విజయ్‌కు చెప్పా. మా కమిట్‌మెంట్స్ పూర్తి చేసి ఆ సినిమా పట్టాలెక్కించడానికి నాలుగేళ్లు పట్టింది. ఆ సినిమా విడుదలైనప్పుడు నన్నెంతో మంది విమర్శించారు. నిజం చెప్పాలంటే వారి మాటలు నన్ను ఏమాత్రం బాధించలేదు. వారి మాటల్లోని సత్యాన్ని నేను గ్రహించా. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కాస్త గందరగోళంగా ఉందన్నారు. ఆ సినిమాకు సంబంధించిన పూర్తి బాధ్యత నేనే తీసుకుంటా. నేను మరింత కష్టపడి ఉండాల్సింది. అలా అని కేవలం ఆ 20 నిమిషాలు సినిమా బిజినెస్‌పై ప్రభావం చూపించలేదు”


**రజనీకాంత్ నుంచి ఎన్నో నేర్చుకున్నా..!**

“కూలీ' కోసం సుమారు రెండేళ్ల నుంచి వర్క్ చేస్తున్నా. గతంలో ఏ సినిమాకైనా ముందు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుని సినిమా చిత్రీకరించేవాడిని. కానీ 'కూలీ' విషయంలో అలా జరగలేదు. రిలీజ్ డేట్ ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా వర్క్ చేస్తున్నాం. రజనీకాంత్ తో సినిమా చేయడం వల్ల ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. జీవిత సత్యాలు తెలిశాయి. తన జీవిత కథలను ఆయన నాతో పంచుకున్నారు. విషయాలన్నీ విన్న తర్వాత ఆయన ముందు మనం ఏమాత్రం సరిపోమనిపించింది. ఇందులో ఒక వింటేజ్ పాటను పెట్టాలనే ఆలోచన ఉంది. అందుకు సంబంధించి ఒక పాట హక్కులను కూడా కొనుగోలు చేశా. రెట్రో పాటలను వినేందుకు ప్రేక్షకులు ఆసక్తిగా ఉన్నారా? లేదా? అనే సందేహం ఏర్పడింది. ఈ సందిగ్ధత నుంచి అనిరుధ్ మాత్రమే నన్ను బయటకు తీసుకురాగలడు”

**కమల్ హాసన్, రజనీకాంత్ ప్రాజెక్ట్:**

“కమల్‌హాసన్, రజనీకాంత్ తో ఒక ప్రాజెక్ట్ చేయాలని గతంలో అనుకున్నా. ఇద్దరు గ్యాంగ్‌స్టర్స్‌కు సంబంధించిన కథ ఇది. ఆ మేరకు వారికి కథ కూడా చెప్పా. అందుకు ఓకే అన్నారు. రజనీకాంత్ యాక్టింగ్, కమల్‌హాసన్ ప్రొడ్యూసర్, నేను డైరెక్టర్ ఇదే ప్లాన్. ఆ తర్వాత పరిస్థితులు ఎంతో మారాయి. 'విక్రమ్', 'జైలర్' తర్వాత వాళ్ల మార్కెట్ కూడా బాగా పెరిగింది. ఇప్పుడున్న రోజుల్లో ఆ ప్రాజెక్ట్ సిద్ధం చేయడం అంత సులభం కాదనిపించింది” అని లోకేశ్ కనగరాజ్ తెలిపారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై అమితాబ్ బచ్చన్ ఎమోషనల్ పోస్టు



పహల్గాం ఉగ్రదాడి ఘటన అందరినీ కలచివేసింది. ఆ హృదయవిదారక ఘటనపై ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ తాజాగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. కళ్ల ముందే భర్తను పోగొట్టుకున్న నవ వధువు శోకాన్ని ఉద్దేశిస్తూ తన తండ్రి రాసిన పద్యంలోని ఓ లైన్‌ని ప్రస్తావించారు.“భార్యతో కలిసి విహారయాత్రకు వెళ్లిన భర్తను ఉగ్రమూక కాల్చి చంపింది. భర్తను చంపొద్దంటూ భార్య ఏడుస్తూ ఎంతగా వేడుకున్నా ఆ ఉన్మాది వినలేదు. ఆమె నుదుట సిందూరం లేకుండా చేశాడు. కళ్ల ముందే భర్త చనిపోవడాన్ని తట్టుకోలేని ఆమె 'నన్ను కూడా చంపేయ్' అంటూ మొకరిల్లింది. అప్పుడు ఆ రాక్షసుడు.. 'నిన్ను చంపను. వెళ్లి ... చెప్పుకో” అంటూ పొగరు చూపించాడు”“కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తే.. “ఆమె వద్ద చితాభస్మం ఉన్నా సిందూరం ఎక్కడని ప్రపంచం అడుగుతుంది” అని నాన్న రాసిన పద్యంలోని లైన్ గుర్తొచ్చింది. 'అందుకే నేను సిందూరం ఇస్తున్నా.. ఆపరేషన్ సిందూర్' అని తాజాగా ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను ప్రస్తావించారు. జైహింద్. భారత సైన్యమా.. నువ్వు ఎప్పటికీ వెనకడుగు వేయవు. నీ ప్రయాణం ఎప్పటికీ ఆగదు” అని పేర్కొన్నారు. అమితాబ్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారనే సంగతి తెలిసిందే. సినిమాలతోపాటు సామాజిక అంశాలపైనా తనదైన శైలిలో స్పందిస్తుంటారు. అయితే, పహల్గాం దాడి నుంచి ఆయన 'ఎక్స్'లో కేవలం పోస్టు సంఖ్యనే (అమితాబ్ తన ప్రతి పోస్టుకు సీరియల్ నెంబరు ఉంటుంది) ప్రస్తావించారు. దాదాపు 20 రోజులు అలా చేయడంతో ఏమైందోనని అటు అభిమానులు, ఇటు నెటిజన్లు సందేహం వ్యక్తం చేశారు. ఆ ఘటనపై అమితాబ్ ఎంతగా కలత చెందారో తాజా పోస్టు నిదర్శనం.

# నవ్వించడం సవాల్‌గా మారిపోయింది

హాస్యనటుడిగా వైవిధ్యభరితమైన పాత్రలతో వినోదం పంచుతూ సినీప్రియుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు వెన్నెల కిశోర్. ఇప్పుడాయన శ్రీవిష్ణుతో కలిసి 'చి సింగిల్' చిత్రంతో థియేటర్లలో నవ్వులు పూయిస్తున్నారు. కార్తీక్ రాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు వెన్నెల కిశోర్. ఆ విశేషాలివి..

**'చి సింగిల్' చిత్రంలోని అరవింద్ పాత్రని మిమ్మల్ని దృష్టిలో పెట్టుకునే రాశారట నిజమేనా?**

“అవును. శ్రీవిష్ణు చాలా స్పాంటేనియస్‌గా డైలాగ్స్ చెబుతారు. కాబట్టి ఆయనకు కౌంటర్ వేసేవాళ్లు కూడా అలానే ఉండాలని దర్శకుడు అనుకున్నారు. లేదంటే ఆ సీన్ పండదు. అందుకే విష్ణు ఉండే ప్రతి ఫ్రేమ్‌లో నేను తప్పక ఉండాలని ఆయన ముందే నిర్ణయించుకున్నారు. నాకు ఈ కథ విన్నప్పుడే చాలా హిలేరియస్‌గా అనిపించింది. భాను - నందు కథ చెప్పినప్పుడు కడుపుబ్బా నవ్వుకున్నా. అదే వినోదాన్ని దర్శకుడు యథాతథంగా తెరపైకి తీసుకొచ్చాడు. నిజానికి నా చిత్రాన్ని నేను తెరపై చూసుకోలేను. కానీ, ఈ సినిమా థియేటర్లో ప్రేక్షకులతో కలిసి చూస్తున్నప్పుడు వాళ్ల స్పందన నాకెంతో ఆనందాన్నిచ్చింది”.

**మీరు హీరోగా చేసిన 'శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్' చిత్ర ప్రచార కార్యక్రమాల్లోనూ పాల్గొనకపోవడానికి కారణమేంటి?**



“ఆ చిత్ర విషయంలో ఓ తప్పు జరిగింది. నిజానికి నేనెప్పుడూ ఏ దర్శకుడ్ని కథ అడగను. ఏమో ఒకవేళ అడిగితే 'కమెడియన్‌వి నీకు కూడా కథ చెప్పాలా' అని ఓ ఎక్స్‌ప్రెషన్ ఇస్తారేమోనని భయం (నవ్వుతూ). అందుకే నా ట్రాక్ వరకు చెప్తే చాలంట. ఈ చిత్ర విషయంలోనూ అదే జరిగింది. దీంట్లో నాది ఓ చిన్న ఇన్వెస్టిగేటివ్ పాత్రని చెప్పి.. 7రోజుల కాల్షీట్స్ అడిగారు. అనన్య నాగళ్లతో పాటు మరో కుర్రాడు మెయిన్ లీడ్ అని చెప్పారు. ఆ పాత్ర నేను చేసొచ్చాక ఓరోజు గెటప్ శ్రీను ఫోన్ చేసి 'హీరోగా 'శ్రీకాకుళం షెర్లాక్‌హోమ్స్' అనే సినిమా చేస్తున్నావట కదా' అని అడిగాడు. అదేంటి నాది ఓ చిన్న పాత్రే కదా.. హీరో అంటాడేంటని వెంటనే దర్శకుడికి ఫోన్ చేసి అడిగితే తనూ అదేం లేదని చెప్పాడు. కానీ, తీరా పోస్టర్ విడుదలయ్యాక.. నన్ను హీరోగా చూపిస్తూ నా పాత్ర పేరుతో టైటిల్ చూసేసరికి నాకు పిచ్చెక్కిపోయింది. ఆ దర్శక నిర్మాతలు అలా ఎందుకు చేశారో నాకైతే తెలియదు. కానీ, నేను హీరోగా చేయని సినిమాకి నేను హీరో అన్నట్లు ప్రమోషన్ చేయడం నైతికంగా పెద్ద తప్పు. అందుకే ఆ చిత్ర ప్రచారాల్లో పాల్గొనలేదు”.

**నటుడిగా మీకంటూ ఏమైనా కలల పాత్రలున్నాయా? ఇన్నేళ్ల ప్రయాణంలో మీకు సంతృప్తినిచ్చిన పాత్రలేంటి?**

“నాకంటూ అలా ప్రత్యేక పాత్రలేం లేవు. 'దూకుడు' చిత్రంతోనే నా కలల పాత్ర తీరిపోయింది. మహేశ్‌బాబు పక్కన అంత మంచి పాత్ర చేయడమే నా డ్రీమ్ రోల్. ఇప్పుడు చేస్తున్నదంతా బోనస్. ఈ ప్రయాణాన్ని చాలా ఆస్వాదిస్తున్నా. ఇక నా కెరీర్‌లో బాగా నచ్చిన పాత్రల్లో చాలానే ఉన్నాయి. 'వినోదం' చిత్రంలోని నా నటనను ప్రశంసిస్తూ అప్పట్లో ఒక పెద్ద లెటర్ వచ్చింది. అది నేనెప్పటికీ మర్చిపోలేను. 'గీత గోవిందం', 'అమీ తుమీ' తదితర చిత్రాలకు మంచి ప్రశంసలొచ్చాయి. అయితే జీవితాంతం గుర్తుండిపోయేవి మాత్రం 'వెన్నెల', 'బిందాస్', 'దూకుడు' చిత్రాల్లోని పాత్రలే”.

**ఈరోజుల్లో వినోదం పండించడం ఎంత సవాల్‌గా మారింది?**

“ప్రస్తుతం నవ్వించడం చాలా సవాల్‌గా మారింది. ఇప్పుడు అన్ని వేదికల్లోనూ విపరీతమైన కంటెంట్ ఉంటోంది. రీల్స్ ఓపెన్ చేస్తేనే బోలెడు కామెడీ వీడియోలు కనిపిస్తాయి. థియేటర్స్‌కు వచ్చి ప్రేక్షకులు నవ్వుకునేలా చేయాలంటే అంతకుమించి ఇవ్వగలగాలి. అలాంటి క్యారెక్టర్ కుదరాలి. అవన్నీ చక్కగా కుదరడమే పెద్ద సవాల్. ఇది జరగాలంటే ముందు మనం రచయితల్ని ప్రోత్సహించాలి. ఓ దర్శకుడికి ఇచ్చే హోదా, గౌరవం వాళ్లకీ అందించాలి. కానీ, ఇప్పుడు మనం ఆ రచయితల్ని సరిగా కాపాడుకోలేకపోతున్నాం. డైనోసార్స్‌లా వాళ్లు అంతరించిపోతారేమోనని నా భయం. రచయితలు కొత్త ఆలోచనలతో వస్తేనే కామెడీ పాత్రలు కూడా వినూత్నంగా రూపుదిద్దుకుంటాయి. లేదంటే చాలాసార్లు మనకు రెగ్యులర్ పాత్రలే వస్తుంటాయి. నాకు అలాంటి పాత్రలొచ్చినప్పుడు నేను దాన్నే ఏదో రకంగా వినూత్నంగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తుంటా. నేనో పాత్ర చేస్తున్నప్పుడు నా వల్ల ఆ కథ ముందుకెళ్తుందంటే నాకు గొప్ప సంతృప్తిగా ఉంటుంది”.